మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :132 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 08-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఒక్కొక్కరికి రూ.లక్ష 90 వేలు..



నమస్తే హైదరాబాద్ : 2023 %-% 24 సంవత్సరానికి సింగరేణికి కార్మికులకు ప్రకటించిన బోనస్‌ను ప్రభుత్వం అందజేసింది. ప్రజాభవన్ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. చెక్కును అందజేశారు. ఈ ఏడాదిలో సింగరేణికి 2412 కోట్లు రాగా.. అందులో 796 కోట్లను దసరా కానుకగా ప్రభుత్వం అందించింది. ఒక్కో కార్మికుడికి లక్ష 90 వేల రూపాయల బోనస్ ఇచ్చింది. సింగరేణి చరిత్రలోనే అత్యధిక బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఇదేనని భట్టి ప్రకటించారు. గతేడాదితో పోలిస్తే ఒక్కో కార్మికుడికి 20వేలు అదనంగా బోనస్ ఇచ్చామని ప్రభుత్వం ప్రకటించింది. 1998- 99 నుంచి సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా పంచే ఆనవాయితీ కొనసాగుతోంది. మొదట్లో పది శాతం వాటాను బోనస్‌గా ఇచ్చింది. గతేడాది 32శాతం బోనస్‌ను అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రభుత్వం మరో శాతం పెంచుతూ 33శాతాన్ని బోనస్ ఇస్తోంది. అంతే కాకుండా సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ప్రకటించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంస్థలో ఉన్న 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున ప్రయోజనం చేకూరింది. గత ప్రభుత్వం లాభాలని దాచి అరకొర బోనస్‌లు ఇచ్చేది.. కానీ తమ ప్రభుత్వం అలా చేయడం లేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. లెక్కలన్నీ కార్మికుల ముందు ఉంచి.. బోనస్ ఇచ్చామన్నారు. సింగరేణిని కాపాడాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడమ తమ లక్ష్యమన్నారు డిప్యూటీ సీఎం భట్టి. కార్మికుల సంక్షేమమే తమకు ముఖ్యమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా మెరుగైన వేతనం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులందరినీ సమానంగా చూడాలన్నారు. అంతే కాకుండా పండగకి ఒక రోజు ముందు.. అంటే ఈ నెల 11న ప్రతి సింగరేణి బొగ్గు బావి దగ్గర కార్మికులకు విందు ఏర్పాటు చేసి కార్మికులతో చర్చించి సింగరేణి భవిష్యత్తుపై ప్రణాళిక రూపొందించాలని భట్టి సూచించారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ..



నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణకు వరద నష్టం సాయం పెంచాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో వరదలు సృష్టించిన విధ్వంసాన్ని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య పలు రాష్ట్రాలకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు విడుదల చేసింది. ఇందులో ఏపీకి రూ. 1,036 కోట్ల సహాయం ప్రకటించగా.. తెలంగాణ మాత్రం 416.80 కోట్లు మాత్రమే ఇచ్చారు. దీంతో వరదలతో తెలంగాణలో జరిగిన నష్టాన్ని అమిత్ షాకు వివరించి మరిన్ని నిధులు కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు. అలాగే విభజన చట్టంలోని పెండింగ్లో ఉన్న అంశాలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ భేటీలో మూసీ ప్రక్షాళన అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. కేంద్రం చేపడుతున్న నమామి గంగే ప్రాజెక్టు తరహాలో మూసీ ప్రక్షాళన కార్యాచరణకు కూడా నిధులు అందించాలని రేవంత్ రెడ్డి హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు తెలుస్తోంది. అలాగే కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కూడా భేటీ అయిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్?కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ ను అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

## జర్నలిస్టులకు సర్కారు దసరా కానుక ఇదేనా?



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, అక్టోబరు 7 కరీంనగర్‌లో 118 మంది జర్నలిస్టులకు బీఆర్ఎస్ సర్కారు కేటాయించిన ఇళ్ల స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని ఖండిస్తున్నానని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే దసరా కానుక ఇదేనా? అని 'ఎక్స్' వేదికగా సోమవారం నిలదీశారు. బతుకమ్మ, దసరా పండుగల వేళ జర్నలిస్టుల కుటుంబాల్లో ఆవేదన మిగల్చడం శోచనీయమన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం శ్రమించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న దుర్మార్గ వైఖరికి ఇది మరో నిదర్శనమని మండిపడ్డారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల రద్దు ప్రకటనను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇక్కడ ఎవరు గెలిచినా.. అధికారం మాత్రం ఆయన చేతుల్లోనే..!



నమస్తే హైదరాబాద్ : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికాసేపట్లో వెలువడనున్నాయి. రాష్ట్రంలోని 90 స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరిగాయి. అయితే 90 మందికి బదులు లెఫ్టినెంట్ గవర్నర్ దయతో ఎన్నికల్లో పోటీ చేయకుండా నేరుగా అసెంబ్లీకి చేరుకునే 5 మంది నామినేటెడ్ ఎమ్మెల్యేల గురించే చర్చ మొదలైంది. బీజేపీ ప్రభుత్వ ఎల్జీ ఎవరినైనా నామినేట్ చేస్తే, ఆయన ఎవరికి ఓటేస్తారో అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన కసరత్తు ఎప్పుడు జరగబోతుందో.. ఆ తర్వాత ప్రభుత్వానికి ఎంత బలం ఉంటుందో అంచనా వేయవచ్చు. ముందుగా సుప్రీంకోర్టు జోక్యంతో జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అయితే ఈ ఎన్నికలు ఒకే రాష్ట్రంలో కాకుండా కేంద్రపాలిత ప్రాంతంలో జరిగాయి. యూనియన్ టెరిటరీలో %ూ+%కి ఇప్పటికే అపారమైన అధికారాలు ఉన్నాయి. ఫలితంగా ఎన్నికల్లో గెలిచే ఏ ప్రభుత్వమైనా ఎల్‌జీ చేతుల్లోనే నడుస్తుందనే భయం నెలకొంది. ఇది సందేహం మాత్రమే కాదు, దీనికి కొంత అర్హత కూడా ఉంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం లేదా దాని శాఖలు కలిగి ఉన్న అధికారాలు నేరుగా లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్నాయి. ఎన్నికల తర్వాత కూడా పోలీసు, శాంతిభద్రతలు, సివిల్ సర్వీస్ అధికారుల నియామకం, బదిలీ వంటి అధికారం లెఫ్టినెంట్ గవర్నర్ వద్ద ఉంటుంది. కాబట్టి ఎన్నికైన ప్రభుత్వం ఏం చేస్తుందో ఊహించవచ్చు. ఇది కూడా ఎందుకంటే ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, బలమైన నాయకులు హోం శాఖను తమ వద్ద ఉంచుకోవాలని చూస్తుంటారు. కానీ జమ్మూ కాశ్మీర్‌లో ఈ అవకాశం ఉండదు. ఎల్జీ దగ్గరే హోం శాఖకు సంబంధించిన అధికారాలు ఉంటాయి.

## ప్రారంభమైన హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు..



నమస్తే హైదరాబాద్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాలకు 93 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. బాద్‌షాపూర్, గురుగ్రామ్, పటౌడీలో మాత్రమే 2-2 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మిగిలిన 87 స్థానాలకు ఒక్కో కౌంటింగ్ కేంద్రం ఉండగా, మంగళవారం (అక్టోబర్ 8) ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. హర్యానాలో కాంగ్రెస్ పునరాగమనం చేస్తుందా లేక బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందా అనేది ఈరోజు తేలనుంది. జమ్ముకశ్మీర్‌లో హంగ్ వస్తుందని ఎగ్జిట్‌పోల్స్ చెప్పాయి. అయితే ఇక్కడి అసెంబ్లీ ముఖచిత్రం ప్రత్యేకంగా ఉంది. జమ్ముకశ్మీర్‌లో 90 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. జమ్ము ప్రాంతంలో 43 సీట్లు, కశ్మీర్ రీజియన్‌లో 47 సీట్లు ఉన్నాయి. అయితే అసెంబ్లీకి ఐదుగురు సభ్యులను నామినేట్ చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంది. ఈ పరిస్థితుల్లో జమ్ముకశ్మీర్‌లో మ్యాజిక్ ఫిగర్ 48 అవుతుంది.

## 'వచ్చే మార్చిలోపు ఎస్‌బీఐలో 10వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం..' ఎస్బీఐ ఛైర్మన్




నమస్తే హైదరాబాద్ : దేశంలోని అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ూదీ×%) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాని సాధారణ బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి సుమారు 10,000 మంది కొత్త ఉద్యోగులను నియమించాలని భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కొత్తగా నియమించుకోనున్నట్లు సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మా వర్క్‌ఫోర్స్‌ను టెక్నాలజీ వైపు అలాగే సాధారణ బ్యాంకింగ్ వైపు పటిష్టం చేస్తున్నాం. ప్రవేశ స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు వివిధ విభాగాల్లో దాదాపు 1,500 మంది టెక్నాలజీ పర్సన్స్ రిక్రూట్‌మెంట్‌లను ఇటీవల చేపట్టాం. అందులో డేటా సైంటిస్ట్‌లు, డేటా ఆర్కిటెక్ట్‌లు, నెట్‌వర్క్ ఆపరేటర్లు మొదలైన ప్రత్యేక ఉద్యోగాలు కూడా మా టెక్నాలజీ రిక్రూట్‌మెంట్‌లో ఉన్నాయి. సాంకేతికంగా వివిధ రకాల ఉద్యోగాల కోసం వారిని వినియోగించుకుంటున్నాం. ప్రస్తుత సంవత్సరం అవసరాలకు దాదాపు 8000 మంది ఉద్యోగుల అవసరం ఉంది. ప్రత్యేక, సాధారణ విభాగాలకు కలిపి మొత్తం పది వేల మంది కొత్త ఉద్యోగుల అవసరం ఉంది. మార్చి 2024 నాటికి ఎస్బీఐ మొత్తం సిబ్బంది సంఖ్య 2,32,296కు చేరుకుంటుంది. ఇందులో 1,10,116 మంది అధికారులు గత ఆర్థిక

2లో

# 'వచ్చే మార్చిలోపు ఎస్‌బీఐలో 10వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం..' ఎస్బీఐ ఛైర్మన్

సంవత్సరం చివరి నాటికి వివిధ బ్యాంచుల్లో విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఎప్పటికప్పుడు మారుతున్న కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకునే ప్రక్రియ ఎప్పటికప్పుడు కొనసాగుతోందని ఎస్‌బీఐ చీఫ్ వెల్లడించారు. మరోవైపు మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 22,542 శాఖలు ఉన్నాయని, కొత్తగా మరో 600 శాఖలను ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. కస్టమర్ అంచనాలు మారుతున్నాయి. సాంకేతికత మారుతోంది. డిజిటలైజేషన్ విస్తృతంగా వినియోగంలోకి వస్తుంది. కాబట్టి, మేము మా ఉద్యోగులను అన్ని స్థాయిలలో నిరంతరం రీస్కిల్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా, కస్టమర్ల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి, ఉన్నతమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి బ్యాంక్ నిర్దిష్టమైన ప్రత్యేక నైపుణ్యాలను అందిస్తుంది. నెట్‌వర్క్ విస్తరణ విషయానికి వస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 600 శాఖలను ప్రారంభించాలని ఎస్‌బీఐ యోచిస్తోందని ఆయన తెలిపారు. %బాదీ×%లో మార్చి 2024 నాటికి దేశవ్యాప్తంగా 22,542 శాఖల నెట్‌వర్క్‌లు ఉన్నాయి. బ్రాంచ్ నెట్‌వర్క్ కాకుండా, 65 వేల %ూవీ%లు, 85 వేల వ్యాపార కరస్పాండెంట్ల ద్వారా కస్టమర్లకు సేవలందిస్తున్నాం. ఇక ప్రస్తుతం సుమారు 50 కోట్ల మంది కస్టమర్లకు సేవలందిస్తున్నట్లు ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి పేర్కొన్నారు.

## మన ఇసుక వాహనం - ఇసుక టాక్సీ పథకం పై శిక్షణ

నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 7) రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం - ఇసుక టాక్సీ పథకం పై సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య తమ వివరాలు నమోదు చేసుకోవడం మరియు చేరడం గురించి ట్రాక్టర్ యజమానులకు తెలియచేశారు. తమ వివరాలు నమోదు చేసుకోవడం కోసం సాండ్ మేనేజ్మెంట్ సొసైటీ సూర్యాపేట పేరున 20వేల రూపాయలతో డిడి తీయాలని, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్స్, యజమాని బ్యాంకు ఎకౌంటు, ఆధార్ కార్డు, ఇన్సూరెన్స్ పేపర్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ పత్రాలు సమర్పించాలని తెలియజేశారు. మొదటగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి పేర్లు



క్రమ సంఖ్య ప్రకారం రికార్డు చేయబడతాయని తెలియచేశారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని కలెక్టర్ కు వినతి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 07: ఈనెల 11వ తారీఖున తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతి పత్రం అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం విద్యా, వైద్యా, రవాణా రంగాలలో ఇలా అన్ని విధాలుగా వెనకబాటుకి గురి అయిందని ఎన్ని ప్రభుత్వాలు మారినా తుంగతుర్తి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిందని దానిని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ తుంగతుర్తి మండలంలో ప్రభుత్వ భూమి లేదు అనే సాకుతో తొండ, తిరుమలగిరిలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో 365 జాతీయ రహదారి ఆనుకొని 20 నుండి 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ విషయంపై తమరు జోక్యం చేసుకొని తుంగతుర్తి ప్రాంతానికి అన్యాయం జరగకుండా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరు మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, చింతకుంట్ల సురేష్, కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పీసీఐ ఇండియా గ్లోబల్ ఎన్జిఓ సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్, బ్యాంక్ ఆర్థిక సహాయం ద్వారా రూ.8 లక్షల రూపాయలుతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్టు ఆఫీసర్ ఉషారాణిలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ,స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ అని , ఈ చక్కటి



అవకాశం ను సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళ సోదరీమణులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.మహిళా శక్తి క్యాంటీన్?లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని.. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు , రఘునాథ్ రెడ్డి , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బాలింగ్ గౌతమ్ గౌడ్, మిరియాల రాఘవ రావు, జనార్దన్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,అక్తర్, కరుణాకర్ గౌడ్, ఓ. వెంకటేష్, అక్బర్ ఖాన్, మల్లేష్ గుప్తా, విమల్ కుమార్, %వీణ% ఇబ్రహీం,భాస్కర్, శేఖర్ రెడ్డి, నరేందర్ బల్లా భగత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి విరాళం



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి నారాయణగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి రాంరెడ్డి విరాళం15,000 రూపాయలు అందించారు. నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పెసరు రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు వల్లాల రమేష్, గౌడ సంఘం మండల కార్యదర్శి కంకటి యాదగిరి , గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నరసన్న, మాజీ ఉప సర్పంచ్ బొల్లపాక కుమార్, కంకటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ..



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్ హాజరై గాయాలపాలై హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు దేవర్పుల మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోని, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి పాండు కృష్ణ,మండల బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,మండల మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి అనిల్ కుమార్,గంగరాజు,రాజేందర్,రవి,యాకన్న,వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు మొక్కలు చెల్లించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి నియోజకవర్గ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో దేవరుప్పుల మండలంలో రైతన్నలు బాగుండాలని చెరువులలో నీళ్లు నింపి రైతుల కళ్ళల్లో ఆనందం ఉండాలని చెప్పిందేములు నిర్మించారు దేవరుప్పుల మండలం ధర్మపురం ఊర చెరువు నిండి మత్తడి పోస్తున్న శుభ సందర్భంగా సోమవారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట మైసమ్మ గుడి వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండిపల్లి యాకయ్య, అనంతోజు కృష్ణమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నబోయిన దేవరాజ్, కార్యదర్శి ఎడెల్లి వెంకన్న, వంగాల యాకయ్య, జాటోత్ రామచంద్రం, బానోత్ రెడ్యా, వంగాల చిన్న యాదయ్య, దౌపాటి సుధాకర్, ఎడెల్లి సైదులు, దౌపటి ఎల్లయ్య, పార్టీ యూత్ అధ్యక్షుడు దౌపటి అనిల్, కన్నబోయిన చిన్న యాకయ్య, ఉపేందర్,గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా..

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 7 మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావాలో సినీ నటుడు అక్కినేని నాగార్జున తన వాంగ్మూలం ఇచ్చేందుకు మంగళవారం కోర్టుకు హాజరుకానున్నారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో నాగార్జున తన వాంగ్మూలాన్ని నమోదు చేయాలని కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ కేసులో సాక్షులుగా ఉన్న యార్లగడ్డ సుప్రియ, వెంకటేశ్వర్లు అట్లా వాంగ్మూలాలను కూడా కోర్టు నమోదు చేయనుంది. సెక్షన్ 356 బీఎన్ఎస్‌ను చేర్చుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై పబ్లిక్ ప్రాసిక్యూటర్ రచ్చ శ్రీనివాస్ అభ్యంతరం తెలిపారు. పిటిషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం మరికొన్ని సెక్షన్లు జోడించాల్సి ఉంటుందని, వాటి ప్రకారం ఏ కోర్టును ఆశ్రయించాలో నిర్ణయించుకోవాల్సి ఉంటుందని సూచించారు. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి పిటిషన్‌లో పొందపర్చిన విధంగా సెక్షన్లను కూడా జోడించాల్సి ఉంటుందని తెలిపారు. కేవలం ఒక్క సెక్షన్ ప్రకారమే కేసు నమోదు చేయాలని కోరారని పీపీ తెలిపారు.

# పొడి శెట్టి పల్లవిని అభినందించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్ ): ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామానికి చెందిన పొడి శెట్టి ప్రతాప్ మాధవి దంపతుల కుమార్తె పొడి శెట్టి పల్లవి తండ్రి ప్రతాప్ జీవనోపాధి కోసం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూఎలాగైనా మా బిడ్డను ఉన్నత చదువులు చదివించాలని ఆశయంతో ప్రతాప్ దంపతులు ఇద్దరు కష్టపడుతూ పల్లవిని చిన్నప్పటినుండి గురుకుల స్కూల్లో చదివించారు తల్లిదండ్రుల కష్టాన్ని గమనించిన పల్లవి ఎలాగైనా సీట్ సాధించాలని ఆశయంతో ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో రాసి యాదాద్రి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించి ప్రథమ సంవత్సరంలో జాయిన్ అయింది . ఎంబిబిఎస్ సీట్ సాధించిన పొడి శెట్టి పల్లవి వరంగల్ ఎంపీ కడియం కావ్య అభినందించారు పల్లవికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా దేవునూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కంకటి తిరుపతి కాంగ్రెస్ నాయకులు రామారావు, పొడి శెట్టి రత్నం తదితరులు పాల్గొన్నారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సింగపూరం ఇమ్మానుయెల్ రాజ్..



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ మండలంలోని కరుణపురం గ్రామంలో దేవి నవరాత్రుల పూజలో స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపూరం ఇందిరా గారి కుమారుడు సింగపూరం ఇమ్మానుయేల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాత ఆశీర్వాదం తీసుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ బిక్షపతి, యూత్ అధ్యక్షులు అజయ్, సీనియర్ నాయకులు సింగపూరం దయాకర్,నాగయ్య,రాజు, ప్రతీశ్, యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల అభినాష్,కిరణ్,మురళీకృష్ణ,బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాటి మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దొంతిరిహరి శంకర్ రెడ్డి..!




నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ జిల్లా మదర్ డైరీ చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి,పదవి బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భంగా వారిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి మరియు దయాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డిలు హయత్ నగర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




కాజీపేట అక్టోబర్ 7 (నమస్తే హైదరాబాద్ ) బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలానే ముందుగానే చెక్కులను పంపిణి చేస్తున్నామని, చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున కాజిపేట మండలానికి సంబందించిన 29మంది లబ్దిదారులకు రూ.2903364/-ల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ. 18వేల కోట్లతో రుణమాఫీ చేసింది, ఇంకా రుణ విముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసిందని అన్నారు.ఋణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన నాయకుడు ఈ రోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారు.ప్రజలే పక్కన పెట్టిన మమ్మల్ని కాదు అన్నట్టు వ్యవహారిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వేల కోట్లు లక్షల కోట్లు అంటూ సోషల్ మీడియాలలో వార్తలలో పత్రికలలో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందని అన్నారు. దూర దేశాలలో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్ లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం పై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 5మంది లబ్దిదారులకు రూ. 200500/-ల విలువగల సీఎం సహా నిది చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్,మామిండ్ల రాజు, సయ్యద్ విజయ రాజాలి, ఏనుగు మానస రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కుమారస్వామి,సుంచు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, %వీ=ా% భావ్ సింగ్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామం లో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల ఏ.బీ.సి.డి ,వర్గీకరణ చేయకుండా ఉద్యోగుల భర్తీ చేస్తూ మాదిగలకు ఇచ్చిన మాటను విస్మరించి మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 9న జరుగు చలో కలెక్టరేట్ విజయవంతం చేయడం కోసం ఈరోజు ధర్మసాగర్ మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకుల కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ 9 వ తారీఖున ధర్మసాగర్ మండల పరిధిలోని అన్ని
గ్రామాల నుండి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలోగంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ జిల్లా అధికార ప్రతినిధి, తిప్పారపు మల్లేష్ మాదిగ ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, పుట్ట ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మండల నాయకులు, చిలుక రాజు
యం ఆర్ పీ ఏస్ %డ% యం యస్ పి నాయకులు చింత సిద్ధిక్ మాదిగ, గంగారపు సత్యం మాదిగ, గంగారపు అజిత్ మాదిగ, పోలుమారి బాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ అక్రమ కబ్జాపై రంగంలోకి దిగిన ఏమ్మేల్సి తీన్మార్ మల్లన్న ...

**సుమారు 200 ఎకరాలు అటవీ, రైతుల భూమి కబ్జా చేశారంటూ ఆరోపణ........**

**పూర్తి నివేదిక వెంటనే సిద్ధం చేయాలంటూ తహసిల్దార్ కు తీన్మార్ మల్లన్న ఆదేశం......**

**పూర్తి విచారణ జరిగే వరకు పనులు నిలిపే వేయాలంటూ ఆదేశం..........**

నమస్తే హైదరాబాద్ శేషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ అక్రమ భూకబ్జా బాగోతం సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రంగ ప్రవేశంతో బయటపడింది. బాధ్యత రైతులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నేరుగా కలిసి తమకు జరిగిన నష్టాన్ని, ఇబ్బందులను విన్నవించు కున్నారు. దీంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సోమవారం స్వయంగా బేగంపేట గ్రామానికి వచ్చి 216 సర్వే నెంబర్ లోని కంపెనీ బాగోతాన్ని పరిశీలించారు. అవసరమైతే కాలినడకన అరగంటకు పైగా కంపెనీ వారు కబ్జా చేసిన స్థలంలో రెవెన్యూ అధికారులు బాధిత రైతులతో కలిసి తిరిగారు. రాజపేట మండలం బేగంపేట గ్రామంలో 216 సర్వే షాషా ప్రాపర్టీస్ ప్రైవేటు కంపెనీ వారు బేగంపేట ప్రజల నుండి సుమారు 140 ఎకరాల కొనుగోలు చేసి మిగతా రైతులకు ఉన్న 200 ఎకరాల లోనికి రైతులను రానివ్వకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ తాము చెప్పిన ధరకు కంపెనీకి అమ్ముకొని వెళ్లిపోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ దామోదర్ కి కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో స్వయంగా తీన్మార్ మల్లన్న, మండల రెవెన్యూ అధికారులు బేగంపేట గ్రామ ప్రజలు అందరూ కలిసి ఫీల్డ్ ఎంక్వయిరీ సంయుక్తంగా నిర్వహించారు. సుమారు 300 ఎకరాలు కబ్జాకు గురి చేసినారని ఎలాంటి పర్మిషన్ లేకుండా పెద్ద పెద్ద విస్ఫోటనాలతో గుట్టలను పగలగొడుతున్నారన్నారు. దీనిపై స్పందించిన తీన్మార్ మల్లన్న అన్ని పనులను సర్వే జరిగేంత





వరకు పనులు ఆపివేయాలని, ప్రభుత్వ భూమి 216/30 లో 8 ఎకరాల భూమి ఎలాంటి పర్మిషన్ లేకుండా కంపెనీ వారికి ఇష్టం వచ్చిన విధంగా రోడ్లు నిర్మించుకున్నారన్నారు. వెంటనే సర్వేలు చేసి అడవి శాఖ గవర్నమెంట్ భూమి హద్దులు తెలియజేయాలని రైతుల భూములు సర్వే చేసి వెళ్ళుటకు దారి కూడా మ్యాప్ ద్వారా చూయించి ఇస్తామని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వచ్చిన తీన్మార్ మల్లన్నను సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం చేనేతశాలలతో సత్కరించారు.

# సినిమా



# దిగ్గజ పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ కుమార్తె కన్నుమూత..



ముంబై, అక్టోబర్ 8: ప్రముఖ పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ ఇంట తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆయన కుమార్తె కమల్‌నయన్ బజాజ్ హాల్ అండ్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ సునైనా కేజ్రీవాల్ (53) మృతి చెందారు. క్యాన్సర్‌తో సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్న ఆమె ముంబైలో తన నివాసంలో శనివారం కన్నుమూశారు. సునైనాకు ఆమె భర్త, ఇద్దరు కుమారులు ఆర్యమాన్, నిర్వాన్ ఉన్నారు. ఆర్యమాన్ ప్రస్తుతం కొలంబియా యూనివర్సిటీలో జూనియర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఎకనామిక్స్ చదువుతున్నారు. నిర్వాణ్ బాంబే ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్నాడు. సునైనా భర్త మనీష్ కేజ్రీవాల్ కేదారా క్యాపిటల్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ పార్ట్‌నర్. సునైనా గత మూడేళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్నారు.దాతృత్వం, కళల పట్ల ఆసక్తి ఉన్న ఆమె కమల్‌నయన్ బజాజ్ హాల్, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా దేశ ఆర్థిక రాజధానిలో కళారంగాన్ని సుసంపన్నం చేయడంలో కృషి చేశారు. ఆమె పూణేలోని %ూచీఱ% కాలేజీ నుండి టెక్స్‌టైల్స్‌లో స్కిల్స్ పొందారు. ముంబైలోని సోఫియా కాలేజీలో ఒక సంవత్సరం సిల్క్ స్క్రీన్ ప్రింటింగ్ కోర్సులో విద్యను అభ్యసించారు. బజాజ్ కుటుంబం ఇప్పటికే దాతృత్వంలో ఉంది. అనేక ఛారిటబుల్ ట్రస్ట్‌లను కలిగి ఉంది. తన భర్త మనీష్‌తో కలిసి సునైనా కేదారా క్యాపిటల్‌ను స్థాపించారు. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ 5 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నిర్వహణలో ఆస్తులను కలిగి ఉంది. ఆమె ముంబైలోని భౌ దాజీ లాడ్ మ్యూజియం నుండి 'ది హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్ %-% మోడరన్ %db% కాంటెంపరరీ %db% క్యూరేటోరియల్ స్టడీస్'లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ప్రోగ్రామ్ చేశారు. బజాజ్ కుటుంబం మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంతో చాలా దగ్గరి సంబంధం కలిగి ఉంది. జమ్నాలాల్ బజాజ్ ఫౌండేషన్ ద్వారా దాతృత్వ వారసత్వాన్ని కొనసాగించింది. ఈ సంస్థ అనేక వారసత్వ ప్రదేశాలను పునరుద్ధరించడంలో కీలకపాత్ర పోషించింది. భావు దాజీ లాడ్ మ్యూజియం దాని ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి.

# పొదుపులను హరించేస్తున్న గుండె జబ్బులు..



గుండె జబ్బులు ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సవాళ్లలో ఒకటిగా మారాయి. ముఖ్యంగా గుండె జబ్బులకు చికిత్స చేయించుకుంటుంటే జీవితాంతం పొదుపు చేసుకున్న సొమ్ము హరించుకుపోతుంది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ జర్నల్ ప్రకారం భారతదేశంలో 100,000 జనాభాకు 272 మందికి గుండె జబ్బులు వస్తున్నాయి. అయితే ప్రపంచ జనాభాను పరిగణలోకి తీసుకుంటే 1,00,000 జనాభాకు 235 కంటే ఎక్కువగా ఉంటుంది. అయితే గుండె జబ్బు వచ్చాక డబ్బులు వేస్ట్ చేసుకోవడం కాకుండా ముందు నుంచి ప్రణాళికతో వ్యవహరిస్తే గుండె జబ్బులు దరిచేరవని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇలాంటి చర్యలు తీసుకుంటే ఆర్థికంగా కూడా నిశ్చింతగా ఉండవచ్చని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గుండె జబ్బుల విషయంలో నిపుణులు తేల్చి చెప్పే విషయాల గురించి తెలుసుకుందాం. గుండె జబ్బుల విషయంలో చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా మీ ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నేటి ప్రపంచంలో నివారణ అనేది ఇకపై వైద్య వ్యూహం మాత్రమే కాదు ఇది వ్యక్తిగత మరియు ఆర్థిక స్వేచ్ఛకు అవసరమైన పెట్టుబడిగా ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తమను తాము పని చేయలేకపోతున్నారు. తద్వారా ఆదాయంతో పాటు ఉత్పాదకత తగ్గుతుంది. ఈ అంతరాయం వారి ప్రధాన సంపాదనను దెబ్బతీస్తుంది. ఇది స్వల్పకాలిక ఆర్థిక స్థిరత్వం, దీర్ఘకాలిక పదవీ విరమణ ప్రణాళిక రెండింటినీ ప్రభావితం చేస్తుంది. గుండె జబ్బుల సంరక్షణ డిమాండ్లు ఆర్థిక ఒత్తిడిని పెంచుతాయి. కుటుంబ సభ్యులు పనికి సెలవు తీసుకున్నా లేదా వృత్తిపరమైన సహాయాన్ని తీసుకున్నా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ంగ్యులర్ హెల్త్ చెకప్‌లు గుండె జబ్బులను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటిగా ఉంటుంది. రొటీన్ స్క్రీనింగ్‌ల వల్ల సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. ఇలా చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స చేయించుకోవచ్చు. ప్రారంభ రోగనిర్ధారణ మీ ఆరోగ్యం, మీ ఆర్థిక రెండింటినీ సంరక్షిస్తాయి. గుండె జబ్బుల నివారణలో వైద్య పరీక్షలతో పాటు జీవనశైలి సర్దుబాటు కీలకం. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడి నిర్వహణ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాట్లు మెరుగైన శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మెరుగైన మానసిక స్పష్టతను అందిస్తాయి.

# నామినేషన్స్ రచ్చ షురూ.




బిగ్ బాస్ సీజన్ 8లోకి కొత్త కంటెస్టెంట్స్ వచ్చారు. హౌస్ మొత్తం సందడి సందడిగా మారింది. అంతకు ముందు హౌస్ లో ఎనిమిది మంది హౌస్ మేట్స్ ఉన్నారు. ఇప్పుడు వైల్డ్ కార్డు ఎంట్రీతో మరో ఎనిమిది మందిని వదిలారు. దాంతో మొత్తం హౌస్ లో 16మంది ఉన్నారు. రాగానే పాత టీమ్ కు కొత్త టీమ్ కు మధ్య పోటీ పెట్టేశాడు బిగ్ బాస్. కొత్తగా వచ్చిన టీమ్.. ఇప్పటివరకు హౌస్ లో ఉన్న ఎనిమిది మందిలో ఇద్దరిద్దరిని సరైన రీజన్ చెప్పి నామినేట్ చేయాలి అని చెప్పాడు బిగ్ బాస్. మెగా చీఫ్ అయిన కారణంగా నబీల్‌ను ఎవరూ నామినేట్ చేయడానికి వీల్లేదు. దాంతో నామినేషన్స్ హంగామా మొదలైంది.మొదటిగా హరితేజ యాష్మీ ని నామినేట్ చేసింది. నామినేషన్ బోర్డ్ మెడలో వేసి .. హౌస్ లో నువ్వు చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని హరితేజ యష్మీతో అంది. ప్రతివారం ఒక మనిషిని టార్గెట్ చేస్తూ నామినేట్ చేయడం ఒక స్ట్రాటజీలా పెట్టుకున్నట్లు ఉంది.. రివెంజ్ నామినేషన్స్ కరెక్ట్ కాదు. నన్ను హర్ట్ చేసావ్ అందుకే నిన్ను నామినేట్ చేస్తున్నా అని ప్రతిసారి చెప్పడం కరెక్ట్ కాదు. బోర్ కొట్టేస్తుంది. అలాగే ఇంటి నుంచి ఫుడ్ వచ్చినప్పుడు మణికంఠకు ఇచ్చి ఉంటే బాగుండేది. మీకు ఇష్టమైన వాళ్లవి ఎమోషన్స్ మిగిలిన వాళ్లవి కాదు అనేటట్టుగా ఉంది అని పెద్ద క్లాసే తీసుకుంది. దానికి మణికంఠ ఏడిస్తే నేను కూడా ఓదారుస్తా అని ఎదో చెప్పాడని ట్రై చేసింది యష్మి. నేను స్ట్రాటజీ అనేది గేమ్‌లో మాత్రమే వాడతా.. మిగిలిన చోట నాకు ఏమనిపిస్తే అది చేస్తా.. అది మీకు రాంగ్‌గా కనిపించిందేమో.. నేను ప్రతివారం నామినేట్ చేస్తా అని చెప్పాను.. కానీ నేను చేయలేదు. మణికంఠ మాతో ఎంత గొడవ చేసినా వాడు ఏడ్వగానే ప్రతి ఒక్కరూ ఓదారుస్తాం.. అంటూ యష్మీ చెప్పింది. మణికంఠ కంటే నిఖిల్ కే ఫ్యామిలీ సపోర్ట్ కావాలి అందుకే నిఖిల్ కు ఫుడ్ ఇచ్చాను అని చెప్పుకొచ్చింది యష్మి.



# ఆసియా కప్‌లో భారత్, పాక్ పోరుకు రంగం సిద్ధం..




భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్లు మరోసారి తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఆసియా క్రికెట్ కౌన్సిల్ పురుషుల టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2024లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 18 నుంచి ఒమన్‌లో జరుగుతుంది. ఫైనల్ అక్టోబర్ 27న జరుగుతుంది. ఇందులో ఏ జట్ల మధ్య హెూరాహెూరీగా తలపడనుంది. ఏసీసీ తన షెడ్యూల్‌ను విడుదల చేసింది. అక్టోబర్ 19న ఇండియా ఎ, పాకిస్థాన్ ఎ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. మస్కట్‌లోని ఒమన్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. 2023లో ఈ టోర్నీ జరిగినప్పుడు భారత్‌ను ఓడించి పాకిస్థాన్ టైటిల్ గెలుచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో చివరిసారిగా ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో టీమిండియా బరిలోకి దిగనుంది.ఎమర్జింగ్ ఆసియా కప్ 2024లో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. వీరిని నాలుగు జట్ల చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ %ూ%లో శ్రీలంక %ూ%, బంగ్లాదేశ్ %ూ%, ఆఫ్ఘనిస్తాన్ %ూ%, హాంకాంగ్ ఉన్నాయి. గ్రూప్-బిలో భారత్ ఎ, పాకిస్థాన్ ఎ, యుఎఇ, ఒమన్ ఉన్నాయి. ఈ టోర్నీలో హాంకాంగ్, యూఏఈ, ఒమన్ ప్రధాన జట్లు ఆడనున్నాయి. మ్యాచ్‌లు రెండు టైమింగ్స్‌లో జరుగుతాయి. మొదటి మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభం కాగా, రెండో మ్యాచ్ సాయంత్రం 5:30 గంటలకు జరుగుతుంది. ఇందుకోసం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ జట్లను ప్రకటించింది. మిగిలిన ఆరు జట్లు ఇంకా వేచి ఉన్నాయి.అంతకుముందు అండర్-23 ఆటగాళ్లు ఎమర్జింగ్ ఆసియా కప్‌లో ఆడేవారు. గత ఎడిషన్ నుంచి, ఇది %ూ% జట్ల టోర్నమెంట్‌గా చేశారు. ఈ టోర్నీ ఇప్పటి వరకు ఐదుసార్లు జరిగింది. ఇది 2013లో మొదటిసారి నిర్వహించారు. పాకిస్థాన్, శ్రీలంకలు రెండుసార్లు గెలుపొందగా, భారత్ ఒకసారి విజేతగా నిలిచింది. 2013లో భారత్ తొలిసారి టైటిల్ గెలుచుకుంది. గత రెండుసార్లు పాకిస్థాన్ విజేతగా నిలిచింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..